# ముస్లిం రిజర్వేషన్లు – ఒక దగా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలతో స్నేహ భావంతో, సామరస్యం ధోరణితో వ్యవహరించాలని తెలంగాణ రావాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. కానీ దురదృష్టవశాత్తు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, అధికార దాహంతో అన్ని వర్గాలతో ఘర్షనాత్మక వైఖరి, రెచ్చగొట్టే వైఖరి, అణిచివేత వైఖరి, నిర్లక్ష వైఖరి, భయపట్టించే వైఖరి, అవమాన పరిచే వైఖరి, నియంతృత్వ వైఖరి, నిర్బంద వైఖరి, ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరితో పరిపాలన సాగుతున్నది. దీన కారణంగా ప్రభుత్వం కొత్త పథకాలు ప్రకటించినా, ప్రణాళికలు అమలు చేసినా, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించినా ప్రజలలో అసంతృప్తి జ్వాలలు, యువతలో ఆగ్రహ జ్వాలలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఒక్క ఉదాహరణ– మీ అసహనానికి, నియంతృత్వ ఆళోచనకు ఒక్క 'ధర్నా చౌక్' చాలు.

గతంలో కాంగ్రెస్ పార్టీ  హాయంలోఇదేవిధంగా మతపరమైన ముస్లిం రిజర్వేషన్లు బలవంతంగా ప్రవేశపెట్టిన 4% ను మీరు కాంగ్రెస్ పార్టీకి సిన్సియారిటీ లేదని చెబుతూ 12%కు పెంచుతూ ఒక కొత్త వివాదానికి, రాజ్యాంగ వ్యతిరేక చర్యకు శ్రీకారం చుట్టారు.

ఇదే సభలో గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముస్లిం రిజర్వేషన్లు ప్రవేశపెడితే నేనొక్కడినే ఆరోజు వ్యతిరేకిస్తూ నిలబడ్డాను. హెచ్చరించాను.

కానీ మీలాగా వారు కూడా వినలేదు. పోయారు ఎన్నికలలో ఘోరంగా ఓడిపోయారు.

అసలు విషయానికొస్తే మత ప్రాతిపదికన ఏ వర్గానికైనా బిసి కోటాలో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగంలో పొందుపర్చిన మౌలిక సూత్రాలకు విరుద్ధం. ఏ మతానికి చెందిన పౌరులైనా వెనుకబడిన తరగతి కింద పరిగణింపబడాలంటే రాజ్యాంగంలో ఆర్టికల్ 15 క్లాజ్ 4లో సూచించిన విధంగా వారిలో సామాజిక వివక్షత, విద్యా పరమైన వెనుకడిన తనంతో కూడిన 2 ప్రధాన ప్రాతిపదికల ద్వారానే గుర్తించాలి.

కానీ రిజర్వేషన్ శాతం 12% పెంచాలనుకుంటున్న ముస్లిం సమాజలో కుల వ్యవస్థ కానీ, సామాజిక వివక్షత కానీ, సామాజిక అసమానతలు కానీ లేవు. కులం లేదా మతం ఆధారంగా వివక్ష చూపడం అనేది ముస్లిం మతంలో లేదు. అంతేకాకుండా తెలంగాణ ప్రాంతంలో ముస్లింలు అనేక సంవత్సరాలు పాలక వర్గంలో ఉన్నారు. అట్టి ముస్లింలను సామాజిక వెనుకబడినవారు అనడానికి హేతుబద్ధత లేదు.

విద్యా పరంగా కూడా ముస్లిం సమాజం అక్షరాస్యత సమాజంలోని ఇతర వర్గాల కంటే ఎక్కువ. అంతే కాకుండా అనేక వందల ముస్లిం మైనారిటీ విద్యా సంస్థలు కెజి నుండి పిజి వరకు పనిచేస్తున్నాయి. కావున ముస్లింలు పూర్తిగా విద్యలో వెనుకబడ్డారని చెప్పడానికి వీలులేదు.

అంతే కాకండా మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అని అనేక న్యాయస్థానాలు గతంలో అనేకసార్లు స్పష్టం చేశాయి. భరత రాజ్యాంగ

రూపకర్త డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తూ, వారి ఆశయాలకు తూట్లుపొడుస్తూ అవమానానికి గురిచేస్తుంది. నాడు రాజ్యాంగ రూపకల్పన జరుగుతన్నపడు మైనారిటీ రిజర్వేషన్స్‌పై 1949-మే 25, 26 తేదీలలో ఉన్నతస్థాయి సమావేశంలో శిఖరాగ్ర చర్చలు జరిపి మైనారిటీ రిజర్వేషన్స్‌పై ఏర్పడిన కమిటీ రిజర్వేషన్స్ వద్దని డా॥ బి.ఆర్. అంబేద్కర్ తుది నివేదిక ఇచ్చారు. రిజర్వేషన్స్ అనేవి సామాజిక వివక్షత, కుల వివక్షత, కుల దురహంకారం లాంటి చారిత్రక నేపథ్యంలోనే ఉండాలనేది అంబేద్కర్ గారి ఆలోచన, కులాల మధ్య అంతరాలు తగ్గించడానికి అంబేద్కర్ ఈ రిజర్వేషన్స్ ప్రక్రియ ఏర్పాటు చేశారు.

భారత రాజ్యాంగ రచన కమిటీ రూపకల్పనలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లను పూర్తిగా వ్యతిరేకించారు. అంబేద్కర్ ఒక్కరు మాత్రమే కాక, రాజ్యాంగంలో మైనారిటీ రిజర్వేషన్స్ ఉండాలా? వద్దా? అని ఆలోచించడానికి అంబేద్కర్ 50 మందితో కూడిన ఒక సబ్ కమిటీ ఎస్‌సి ముఖర్జీ క్రిష్టియన్ ప్రముఖుడిని చైర్మన్‌గా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, అబ్దుల్ సలామ్‌ఖాన్, సయ్యద్ అలీ జహిర్,నెహ్రూ గారు, పటేల్ లాంటి ప్రముఖులు ఈ కమిటీలో సభ్యులు. 1947 జూలై/ ఆగస్టు వరుసగా సమావేశాల జరిపి అందరూ ఏకగ్రీవంగా మత ప్రస్థావనతో ఎలాంటి రిజర్వేషన్లు ఉండకూడదని అభిప్రాయాటకి వచ్చి, 1949 మే 25, 26 తేదీలలో తుది నివేదిక ఇచ్చారు.

గతంలో కాంగ్రెస్ కానీ, నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ కుల వివక్షలేని, కుల వ్యవస్థలేని, సామాజిక వెనుకబాటుతనం లేని ముస్లిం సమాజంలో 94% ప్రజలకు ఏకంగా 12% రిజర్వేషన్స్ ఇవ్వబోతున్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారు- 'మేం కొత్తగా ఏమీ చేయడం లేదు.' గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 4% రిజర్వేషన్స్ 12%కు పెంచాలనుకోవడం చారిత్రక తప్పిదం అవుతుంది. చరిత్రలో ఇది చీకటిరోజుగా మిగిలిపోతుంది. కాంగ్రెస్ చేసిన 4% రిజర్వేషన్ 12% కొనసాగింపు అంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ముస్లిం రిజర్వేషన్లు 2004, 2005, 2010లలో మూడుసార్లు రాష్ట్ర న్యాయస్థానం కొట్టివేసింది.

చివరకు రాష్ట్ర ప్రభుత్వం 25.03.210 నాడు సుప్రీంకోర్టుకు వెళ్ళి తాత్కాలికమైన స్టే తెచ్చుకున్నది. సుప్రీం కోర్టులో ఆరోజు ప్రభుత్వం చెప్పిన విషయం మొదటి, రెండవ సంవత్సరాలలో విద్యార్థులు చదువుతున్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులలో ముస్లిం రిజర్వేషన్ల ప్రకారం జాయిన్ అయిన వారు హైకోర్టు 4% రిజర్వేషన్లు కొట్టివేయడంతో విద్యార్థుల భవిష్యత్ నష్టపోతున్నారని భావించి చేసిన విజ్ఞప్తిని కోర్టు మన్నించి, తాత్కాలికంగా 'టైం బీయింగ్', టెంపరరీ బేసిస్‌గా, తుది తీర్పు వచ్చే వరకు రిజర్వేషన్లు కొనసాగించవచ్చు అని ఆదేశాలు జారీ చేసింది. 2010లో ఇచ్చిన ఆదేశాలతో ఇప్పటి వరకు 4% రిజర్వేషన్లు కొనసాగిస్తున్నారు.

అంటే బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్‌కు వెంటిలేటర్ ద్వారా కొన్ని వైద్యశాలల్లో పైసలకోసం ట్రీట్‌మెంట్ ఇస్తుంటారు. అలాగే మీరు మతపరమైన రిజర్వేషన్ గతంలో 4%, మీరు 12% అమలు జరిపి ఓట్లు పొందాలనుకుంటున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు పదేపదే ఒక మాట చెపుతున్నారు. నేను 107 మీటింగుల్లో మాట్లాడాను. పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టాను కాబట్టి బిల్ పాస్‌చేసి ఢిల్లీకి పంపిస్తాం. కావున చచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం చేయాలని అని అంటున్నారు. రాష్ట్ర హైకోర్టు మూడుసార్లు కొట్టివేసింది. ఉన్నటువంటి 4% రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ధర్మాసనం రేపో–మాపో తుది వాదనలు వని తుది తీర్పు రాబోతున్న ఈ తరుణంలో 12% చేయడం సబబా?

మా నివేదిక ప్రకారం ముస్లిం జనాభాలో 95% ప్రజలు 12% రిజర్వేషన్ పరిధిలో రానున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో ముస్లిం జనాభా 12.8% అయితే 12% రిజర్వేషన్ అమలు చేస్తే సుమారు 95% ముస్లిం జనాభా పరిధిలోకి వస్తున్నారు. కానీ బిసి కమిషన్ 80% పేదలున్నారని నివేదికలో పేర్కొన్నారు.

ముస్లింలకు 12% కల్పించడం ద్వారా వారికి బిసి ఫైనాన్స్– మైనారిటీ కార్పొరేషన్, మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, జనరల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో మరియు మైనారిటీ వేల్ఫేర్, బిసి వేల్ఫేర్ ప్రయోజనాలు పొందే అవకాశం దీనివల్ల నిజమైన నిజమైన బీసీలకు తీరని అన్యాయం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 33% రిజర్వేషన్లు బిసిలకు అమలు జరుగుతున్న సర్పంచ్, వార్డు మెంబర్లు, జడ్‌పిటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ లాంటి అనేక ప్రజా ప్రతినిధులుగా బిసిల స్థానంలో నాన్–బిసీలు ఎన్నికవుతున్నారు. మచ్చుకు ఒక ఉదాహరణ.. గ్రేటర్ హైదరాబాద్‌లో 150 సీట్లలో 50 బీసీలకు 33% అంటే సుమారు 30 సీట్లలో నాన్–బీసీలు గెలిచారు.

తెలంగాణ ప్రభుత్వ గెజిట్ పబ్లికేషన్ బిసీలకు అన్యాయం జరుగుతున్నదా లేదా చెప్పడానికి ఇది ఒకటి చాలు రాష్ట్ర ప్రజలకు అర్థం చేసుకోవడానికి. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఇదే పరిస్థితి.

ముస్లిం మతంలో కులాలు లేవు. కావున సామాజిక వివక్షతగా వారిని గుర్తించలేం. అనేక వందల సంవత్సరాలు ముస్లింలు ఇక్కడ పాలకులుగా ఉన్నారు. కావున వారిని సామాజికంగా వెనుకబడిన వారిగా గుర్తించలేము. అసంబద్ధం అవుతుంది. సహేతుకం కాదు.

తమిళనాడు 69 రిజర్వేషన్ను అమలు జరుగుతుందని ముఖ్యమంత్రి పదేపదే అంటున్నారు. తమిళనాడులో ముస్లింలకు, క్రిష్టియన్లకు కలిపి 3.5% రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు.

ముస్లింల జనాభా 5.86%
క్రిష్టియన్ల జనాభా 6.12%
--------

ఇరువురి జనాభా 11.98% ఉంటే, అక్కడ 3.5% రిజర్వేషన్లు ఇస్తున్నారు.

ఎస్టీ రిజర్వేషన్- ముస్లిం రిజర్వేషన్స్ పెంచుతూ ఒకే బిల్లు రూపొందించి ప్రజలను అంతా బాగు చేస్తున్నామే భ్రమ కల్పిస్తున్నారు.

జనాభా ప్రాతిపదికగా దామాషా పద్ధతిలో గిరిజనులకు సహజంగా గిరిజనుల రిజర్వేషన్స్ పెంచడం అనివార్యం. అటువంటి గిరిజనులకు రిజర్వేషన్లు పెంచే బిల్లులో రాజ్యాంగ వ్యతిరేకమని హైకోర్టులు తీర్పు ఇచ్చిన

తరువాత కూడా ఏమాత్రం ఆలోచించకుండా ముస్లిం రిజర్వేషన్లు 4% నుండి 12%కు పెంచడం ఎంత వరకు న్యాయం.

రాజ్యాంగబద్ధమైన గిరిజనుల రిజర్వేషన్‌ను రాజ్యాంగ వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్స్ 4% నుండి 12%కు పెంచే కార్యక్రమం ఒకే బిల్లులో పట్టడం- గిరిజనులపై మీకున్న చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. ఒకవేళ కోర్టు తీర్పుకారణంగా మతపరమైన రిజర్వేషన్లు ఆలస్యమైతే- గిరిజనుల రిజర్వేషన్లు ఆలస్యం ఎందుకు కావాలి!

ముస్లిం వర్గాలతో సహా సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు తగిన విధంగా అభివృద్ధి చెందడానికి కార్యాచరణ చేపట్టడానికి బిజెపి ఎప్పుడూ ముందుంటుంది. ఏ వ్యక్తి అయినా పేదవాడు అయినట్లయితే అతనికి ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందజేయాల్సిన బాధ్యత ఉంటుంది. అట్టి వ్యక్తులు వారి మత ప్రాతిపదికన కాకుండా, వారు హిందువా, ముస్లిమా, క్రిష్టియనా లేక ఇతర మతాలకు చెందిన వాడని చూడకుండా, వారి వ్యక్తిగత అవసరాలకు తగిన విధంగా వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య విషయాలలో ఎదుగుదలకు తగిన సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కుల, మత, ప్రాంత, భాషా బేధాలకు అతీతంగా అందరూ సమానంగా అభివృద్ధి చెందేలా ప్రతి ప్రభుత్వం పనిచేయాలని బిజెపి కోరుకుంటుంది. అందుకే మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చి "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" నినాదానికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

2007లో పిస్ కృష్ణన్ కమిషన్ కానీ, నేటి సుధీర్ కమిషన్ కానీ ముస్లింల సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడ్డారని నిర్ధారించినటువంటి నివేదిక అశాస్త్రీయంగా ఉంది. ముస్లిం సమాజాన్ని మిగలిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పోల్చి నిర్ధారించుకోవాలి తప్పితే, హిందూ సమాజంలోని ఉన్నత వర్గాలతో పోల్చి నిర్ధారించడం సమంజసం కాదు. దాన్ని ఆధారంగా వెనుకబాటుతనాన్ని నిర్ధారించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. పి.ఎస్. కృష్ణన్ కమిషన చేసిన సర్వేను అప్పటి కోర్టు కొట్టివేసింది. సుధీర్ కమిటీ కూడా అదే పొరపాటు చేసింది. సుధీర్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా వెనుకబాటు తనాన్ని నిర్ధారించడం అశాస్త్రీయం.

– రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చినంత మాత్రాన అవి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంటే, ఆ ప్రణాళికను అమలు చేయడానికి ప్రయత్నిస్తే రాజ్యాంగ విరుద్ధమే అవుతుంది. చట్ట రీత్యా పరిమితులను గమనించకుండ, ఎన్నికల ప్రణాళికలో పెట్టినంత మాత్రాన అదేమీ శిలా శాసనం కాదు, దేవుడి ఆజ్ఞ అంతకంటే కాదు. ఇదివరకే వెలువరించిన అనేక హైకోర్టులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిగణలోకి తీసుకోకుండా అశాస్త్రీయమైన మీ ఎన్నికల ప్రణాళికను అమలు పర్చాలనుకోవడం టిఆర్ఎస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను బయటపెడుతున్నది.

– కేంద్రంతో యుద్ధం చేసైనా సాధిస్తానంటారు ముఖ్యమంత్రి గారు! మీ ప్రభుత్వం భారత రాజ్యాంగ పరధిలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన ప్రభుత్వమైతే, కేంద్రంలో ఉన్నది కూడా ప్రజాస్వామ్యంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వమే. మీరు ఎవరి మీద యుద్ధం చేస్తారు? భారత రాజ్యాంగంపైనా, సుప్రీంకోర్టు పైననా, మన ప్రజాస్వామ్యం పైననా, భారత రాష్ట్రపతి పైననా, ముఖ్యమంత్రి గారు స్పష్టం చేయాలి!